## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న దామచర్ల

ఒంగోలు టౌన్, ఆగష్టు 19,ప్రభాతవార్త



కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా టిడిపి పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ప్రత్యేక పూజలు నిర్వహించి టిడిపి కార్యకర్తలు, మహిళా నాయకులతో కలిసి ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శిద్దా ఇంటిలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- నల్లనయ్యకు 108 ప్రసాదాలను స్వయంగా తయారు చేసి నివేదించిన శృతి
- చీమకుర్తి హరిహరక్షేత్రంలో పూజల్లో పాల్గొన్న శిద్దా రాఘవరావు

ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు



శిద్దా ఇంట, చీమకుర్తి హరిహరక్షేత్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు పాల్గొన్నారు. ఒంగోలులోని నివాసంలో శుక్రవారం జరిగిన ఈ వేడుకల్లో నల్లనయ్యకు 108 ప్రసాదాలను స్వయంగా శిద్దా శృతి తయారు చేసి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా శృతి మాట్లాడుతూ కృష్ణం వందే జగద్గురుమ్ హైందవ పురాణాల ప్రకారం భగవానునిగా పూజలందుకునే కృష్ణుని పుట్టిన రోజును కృష్ణ జన్మాష్టమి, గోకులాష్టమిగా పిలువబడుతున్నట్లు తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గృహాల్లో ఘనంగా జరుపుకోవడం శుభదాయకం అని చెప్పారు. దేవకి, వసుదేవులకు 8వ సంతానంగా శ్రావణ మాసంలో కృష్ణపక్షమి, అష్టమి తిథి రోజు పుట్టినట్లుగా పురాణాలు,



ఇతిహాసాలు వెల్లడిస్తున్నాయని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా కృష్ణ భక్తులంతా వేడుకలు జరుపుకొనే ఈ విశిష్టమైన రోజున తెలుగు రాష్ట్రాలలో ఎక్కువగా వెన్న, పాలు, పెరుగు, బెల్లం, శనగపప్పు వంటి వాటిని కృష్ణుడికి నైవేద్యంగా పెడతారన్నారు. భగవద్గీత ద్వారా లోకానికి గొప్ప ఉపదేశం చేసిన కృష్ణుడిని జగద్గురువు గా భావించి కృష్ణం వందే జగద్గురుమ్ అని పలకడం ద్వారా పరమాత్మునికి చేరువగా ఉండటమే అన్నారు. అనంతరం కృష్ణ పరమాత్ముని వేదికపై దక్షిణ, ఉత్తర భారత రాష్ట్రాల్లో స్వామిపై తమకున్న అవ్యాజ్యమైన భక్తిని చాటుకున్నారు.

## గౌతమి పబ్లిక్ స్కూల్లో ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

సంతనూతలపాడు, ఆగష్టు 19, ప్రభాతవార్త



సంతనూతపాడులోని గౌతమ్ పబ్లిక్ స్కూల్ నందు కృష్ణాష్టమిలో పాల్గొన్న చిన్నారులతో నిర్వహించిన వేషధారణ పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. కృష్ణుడు, గోపిక వేషధారణలలో రాం బాబు, గీత, సికాకొల్లి సాయి శ్రీ నిఖిల తదితరులు ప్రదర్శించారు. అనంతరం చిన్నారులకు పాఠశాల ప్రిన్సిపాల్ చలువాది లక్ష్మీ శిరీషా, చలువాది శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బహుమతులు పంపిణీ చేశారు.



## వారానికి రెండు రోజులు డ్రైడే నిర్వహించాలి

- పంచాయతీ అధికారులకు డీపీఓ నారాయణరెడ్డి సూచన

నాగులుప్పలపాడు, ఆగష్టు 19, ప్రభాతవార్త



ప్రతి గ్రామ పంచాయతీలో వారంలో రెండు రోజులు డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాతీలలో వారములో ప్రతి మంగళవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా వారానికి రెండు రోజులు డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని, నిల్వ ఉన్న తొట్టిని పరిశీలించి నీటిని పారిశుధ్య సిబ్బంది చేత పారబోయించారు. సైడు కాలువలు పూడిక తీత పనులు పరిశీలించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి దోమలు వ్యాప్తిచెందకుండా అబెట్ స్ప్రే చేయించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని పంచాయతీ అధికారులకు సూచించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ప్రతి గ్రామ పంచాతీని చూడచక్కని గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని, గ్రామ పంచాయతీలలో ఇంటింటికి తడిచెత్త, పడిచెత్త వేరువేరుగా క్లాప్ మిత్రాలకు అందించుటపై గ్రామ వాలంటీర్లు, స్వయం సహాయక గ్రూపుల ద్వారాప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య పనులు ఎప్పటి కప్పుడు జేఎస్ఎస్ యాప్‌లో డౌన్‌లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. జేఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహణ, డ్రైడేలు నిర్వహించుటలో నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీరామమూర్తి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలి

ఒంగోలు టౌన్, ఆగష్టు 19,ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా కెజి నుండి పిజి వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23న జరిగే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్ పిలుపునిచ్చారు.స్థానిక పిడిఎస్‌యు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ,సంక్షేమ హాస్టల్స్‌లో వసతుల పెంపు,జీఓ నెం.77 రద్దు డిమాండ్‌లపై బంద్ చేపడుతున్నామని, బంద్‌కు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విలేకర్ల సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వెంకటేష్, నగర అధ్యక్షులు రామకృష్ణ, బ్రహ్మం, వేణు, సునీల్, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెత్తం పట్టుకొని పాఠాలు చెప్పడమా

ఒంగోలు టౌన్, ఆగష్టు 19,ప్రభాతవార్త

విద్యార్థులను బెత్తంతో దండించడం నిబంధనలు ఉల్లంఘించడమేనని ఉపాధ్యాయులు తెలుసుకోవాల్సిందే. మేదరమెట్లలోని పాఠశాలలో నాల్గవ తరగతి చిన్నారిని అధ్యాపకురాలు బెత్తంతో బాదడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇదే విషయమై పౌర సమాజం కన్వీనర్ జి నరసింహారావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ విద్యాశాఖ,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకనే ఇటువంటి ఘటనలు సంభవిస్తున్నాయని,ప్రభుత్వ నిబంధనలను ఉపాధ్యాయులు పాటించకపోవడాన్ని తీవ్రంగానే పరిగణించాలన్నారు.జిల్లా యంత్రాంగం అప్రమత్తమై ఇటువంటివి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## ఉట్టికొట్టిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు టౌన్, ఆగష్టు 19,ప్రభాతవార్త

కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా మస్తాన్‌దర్గా సెంటర్ లోని కృష్ణ మందిరంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.





ఇండోర్ మినీ స్టేడియంను త్వరలో ప్రారంభిస్తాం

## క్రీడాకారులకు ఎంతో ఉపయోగం

- రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్





యర్రగొండపాలెం, ఆగష్టు 19, ప్రభాతవార్త

యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గత ప్రభుత్వం హయాంలో రూ. 2కోట్ల స్పోర్ట్స్ అథారిటీ నిధులతో 2018లో నిర్మాణం పనులు ప్రారంభించారు. 2019లో పనులు పూర్తిచేశారు. అయితే ప్రారంభాన్ని నోచుకోలేదు. ఇటీవల కాలంలో క్రీడా వికాస కేంద్రంలో ఆకతాయిల చేతిలో ధ్వంసమైన తలుపులు, కిటికీలు వాటిని మరమ్మతు చేయించాలని పిడి బాబురావును రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూపు సురేష్ ఇటివలే ఆదేశించారు. శుక్రవారం మంత్రి సురేష్‌తో పాటు జిల్లా అధికారులు నిరుపయోగంగా ఉన్న క్రీడా వికాస కేంద్రన్ని పరిశీలించారు. పనులు పూర్తికాకపోవడంతో పిడి బాబురావుతో ఆయన మాట్లాడుతు ఇంత నిలక్ష్యంగా ఉంటే ఎలా అని వెంటనే అధికారులకు ఆదేశించి త్వరలో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందని మిని స్టేడియంలో బ్యాడ్మింటన్‌లో శిక్షణ నిచ్చేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. పిల్లల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నిర్మించిన క్రీడా వికాస కేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. త్వరలో ఈ మినిస్టేడియం ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి బాబురావు, మార్కాపురం డిఎల్‌డివో బీవీఎన్ సాయికుమార్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, జిల్లా కోఆప్షన్ మెంబర్ సాబీర్‌బాష, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉడుముల శ్రీనివసరెడ్డి, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, ముడమంచు బాల గురవయ్య, సర్పంచ్ అరుణబాయి, గోపు వెంకటరెడ్డి, వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇ.రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్దంగా కాలేజి తెరిచిన యాజమాన్యం

- విశ్వభారతి జూనియర్ కాలేజి
కృష్ణాష్టమి శెలవురోజున కాలేజి నిర్వహణ

అద్దంకి, ఆగష్టు 19, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా అద్దంకిలోని విశ్వభారతి జూనియర్ కళాశాల శుక్రవారం తెరిచి క్లాసులు నిర్వహించారు. యదావిధిగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కళాశాల తరగతులను నిర్వహించారు, ఈ విషయమై ప్రభాతవార్త సందర్శించి



క్లాసులు నిర్వహిస్తున్న దృశ్యాలను చిత్రకరించడను గమనించిన యాజమాన్యం హుటాహుటిన విద్యార్థినీ, విద్యార్థులు పంపివేసి కళాశాల మూసివేసారు. ఈ విషయమై ఆర్.ఐ.ఒను ప్రభాతవార్త వివరణ కోరగా, క్రిష్టాష్టమి శెలవు దినం విధిగా పాటించాలని, దానికి భిన్నంగా కళాశాలను తెరిచి క్లాసు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు. అద్దంకిలోని విశ్వ భారతి జూనియర్ కళాశాల క్రిష్టాష్టమి శెలవు రోజున క్లాసులు నిర్వహించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వారిపై తగు చర్యలు తీసుకుంటానని ఆర్.ఐ.ఒ. వివరణ ఇచ్చారు.

## ఎన్నికలు ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి

- పార్టీ శ్రేణులతో దామచర్ల జనార్ధన్

ఒంగోలు టౌన్, ఆగష్టు 19,ప్రభాతవార్త



టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఒంగోలు రూరల్ మండలం క్లస్టర్ ఇన్‌ఛార్జిలు,యూనిట్ ఇన్‌ఛార్జిలు,బూత్ కన్వీనర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్‌లిస్ట్ వెరిఫికేషన్‌లో ప్రతి 120 ఓట్లకు ఒక బాధ్యుని నియమించుకొని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలన్నారు.టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని,ప్రస్తుత వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి మద్దతు కూడగట్టాలన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు నల్లమోతు బాలగంగాధర్, పాలేటి ప్రభాకర్, రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వహక కార్యదర్శి పోలవరపు వెంకట్రామయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు మక్కెన శ్రీనివాసరావు, అన్ని గ్రామాల నుండి పార్టీ నేతలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని వేషధారణలో అలరించిన చిన్నారులు

ఒంగోలు టౌన్, ఆగష్టు 19,ప్రభాతవార్త



స్థానిక భాగ్యనగర్‌లోని శ్రీచైతన్య స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలో చిన్నారులు, ఉట్టి కొట్టే కార్యక్రమం అందరినీ అలరించింది.వేడుకలను ఆర్ఐ అనీల్,ప్రిన్సిపాల్ హర్షవర్ధన్,డీన్‌శివ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

24న చీమకుర్తిలో జరిగే

## సీఎం జగన్ పర్యటనను జయప్రదం చేయాలి

- ఎమ్మెల్యే సుధాకర్‌బాబు,
జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



సంతనూతలపాడు, ఆగష్టు 19, ప్రభాతవార్త

ఈనెల 24న ఉదయం 9గం.లకు చీమకుర్తి కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు కోరారు. ఒంగోలులోని సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ విజయభవన్ లో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చీమకుర్తిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డిల కాంస్య విగ్రహాలను సీఎం ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల నుంచి సీఎం జగన్ సభకు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశానికి జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షత వహించారు.

**నకిలి వీడియో.. నకిలీ టీడీపీ పార్టీ:**

ఎంపీ గోరంట్ల మాదవ్‌పై టీడీపీ నేతలు నకిలీ వీడియో సృష్టించి వారి ఎల్లో మీడియాలో ప్రదర్శించి కుట్ర పన్నారని సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు ఆరోపించారు. టీడీపీ నాయకులు వారి మీడియాలో ప్రదర్శించిన ఎంపీ మాధవ్‌పై నకిలీ వీడియోను, ఫేక్ వీడియోను సాక్షాత్తు పోలీసులు ప్రాథమిక విచారణలో తెలిపారన్నారు. ముఖ్యంగా అమెరికా ల్యాబ్‌లో కూడా తాము వారిపై ఎటువంటి రిపోర్టు ఇవ్వలేదని స్వయంగా తెలిపారన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ పట్ల ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వ నకిలీ వీడియోలతో వైసీపీని దెబ్బతీసేందుకు చంద్రబాబు వారి కుమారుడు లోకేష్‌లు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మహిళల ఆత్మగౌరవాన్ని టీడీపీ నాయకులు దెబ్బతీస్తున్నారని అన్నారు. టీడీపీ పాలనలో అప్పటి తహాశీల్దార్ వనజాక్షిపై అప్పటి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఇసుక రీచ్‌పై స్వయంగా దాడి చేసినను చంద్రబాబు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. అదే విధంగా సినిమా పంక్షన్‌లో ఎన్టీ రామారావు తనయుడు ఎమ్మెల్యే బాలకృష్ణ స్వయంగా ఆడపిల్లి కనపడితే ముద్దు అయిన పెట్టాలి.. కడుపు అయిన చేయాలని ప్రకటించడం సిగ్గు చేటన్నారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారరని అన్నారు. వీటిపై బహిరంగ విచారణను వారి ఎల్లో మీడియాలో చర్చలు పెట్టాలని ఎమ్మెల్యే సుధాకర్‌బాబు కోరారు. ఎంపీ మాధవ్‌పై ప్రదర్శించిన నకిలీ వీడియోలో ఎటువంటి ఫిర్యాదు లేదని సదరు ఆరోపించిన మహిళ కూడా ఎటువంటి పిర్యాదు చేయలేదని, కావాలని దీనిపై వైసీపీని అణదొక్కేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో సంతనూతలపాడు, మద్దిపాడు మండలాల వైసీపీ కన్వీనర్లు దుంపా చెంచిరెడ్డి, మండవ అప్పారావు, చీమకుర్తి జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, సంతనూతలపాడు ఎంపీపీ బి.విజయ, వైసీపీ నాయకులు మారెళ్ళ బంగారు బాబు, పి.కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి - కరణం

చీరాల, ఆగష్టు 19, ప్రభాతవార్త



అభివృద్ధి పనులను త్వరగాపూర్తి చేయాలనీ, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి రాజీ పడరాదనీ చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం చీరాల నియోజకవర్గ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బలరామ్ స్వయంగా పరిశీలించారు. మండల పరిధిలోని బోయిన వారిపాలెం డ్రైనేజి పనులను పరిశీలించారు. పిదప పట్టణంలోని గూడ్స్ షెడ్ వద్ద గల మహాలక్ష్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం వడ్డెర సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న తిరునాళ్ళ వేడుకలు తిలకించారు. అనంతరం చిట్టివాద కాల్వను పరిశీలించారు. అలానే 28వ వార్డులో 30 లక్షల రూపాయలతో నిర్మాణంలో ఉన్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట బోయిన కేశవులు, రవి, వెంకటేశ్వర్లు, రామచంద్రరావు, కృష్ణ, వై. శ్రీను, పంచాయితీ కార్యదర్శి గౌస్, వల్లెపు శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎ.ఇ పవన్, కౌన్సిలర్లు మించాల సాంబ శివరావు, కీర్తి వెంకట్రావు, సచివాలయ సిబ్బంది ఇంకా నాయకులు కార్యకర్తలు కరణం అభిమానులు బోంబే సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

- మాజీఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త



వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని జామనపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన బాధుడే బాదుడు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మార్కాపురం జిల్లా రాకపోవడంతో పరిశ్రమలు రాకపోవడంతో నిరద్యోగ యువత భవిత అంధకారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి దేశంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో మార్కాపురం నియోజకవర్గానికి అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు పంచాయతీలకు నేరుగా తమ పంచాయతీ అకౌంట్‌కే జమ చేశాడని, ఈ రాక్షసి పాలనలో పంచాయతీ సర్పంచ్‌లకు ఎటువంటి విధులు ఇవ్వకుండా ఉన్న నిధులు దొంగలాగా అర్ధరాత్రి లాక్కోవడం సర్పంచ్‌ల పొట్ట కొట్టడం, ఇది అన్యాయమని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మార్కాపురం జిల్లాగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ అసమర్ధ విధానాల వల్ల సామాన్యుల బతుకు దుర్భరంగా మారిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులు మస్తాన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు

**అద్దంకి , ఆగష్టు, 19 ప్రభాతవార్త**

అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి కుక్కపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8.15కు సూరావారిపల్లి, 8.45కి అద్దంకి, 9.15కు వేలమూరిపాడు, 9.45కి మేదరమెట్ల, 10.15కి నూజెళ్లపల్లి, 11.00కు ధర్మవరం, 11.45కి కొండాయిపాలెం, 12.00కి కొత్తమల్లాయపాలెం, 12.30కి మిన్నేకల్లు, 1.30కు సంతమాగులూరు, రాత్రి 7.00కు కొటికలపూడి, 7.20కి వేణుగోపాలపురం, 8.00కు చక్రాయపాలెం, 8.30కు కామేపల్లి కళ్యాణమండపం అద్దంకి, 9.00కు ధేనువకొండ రామకృష్ణాపురం, 9.15కు బొడ్డువానిపాలెం, 10.00కు చిలకలూరిపేటలోని నన్నపనేని కళ్యాణమండం, రాత్రి 10.45కు మంగళగిరిలోని హాయల్యాండ్‌లో జరిగే కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రవికుమార్ పాల్గొంటారని తెలిపారు.

# 27న మండల సర్వసభ్య సమావేశం

**మార్టూరు, ఆగష్టు 19, ప్రభాతవార్త**

ఈనెల 27వతేది శనివారం మార్టూరు మండల ప్రజాపరిషత్ సర్వసభ్యసమావేశం ఎంపిపి భూక్యా శాంతిబాయి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎమ్డీవో తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయం, విద్యుత్, ప్రాథమిక విద్య, తాగునీరు, పంచాయితీరాజ్, హౌసింగ్, వైద్యఆరోగ్య శాఖ, పశుసంవర్థక, ఆర్అండ్‌బి తదితర శాఖలపై సమావేశంలో చర్చించనున్నట్లు ఎమ్డీవో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, ఎంపిటిసిలు, జెడ్పీటిసి హాజరు కావాలని ఆయన కోరారు.

## నట్టల నివారణ మందును తాగించాలి



**మార్టూరు, ఆగష్టు 19, ప్రభాతవార్త**

మండలంలోని గొర్రెలు, మేకల పెంపకందారులు నట్టల నివారణ మందును తాగించాలి పశువైద్యాధికారి డాక్టర్ వై.పద్మావతి కోరారు. ఈసందర్భంగా గొర్రెలు, మేకల పెంపకందారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వైద్యాధికారి డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ గొర్రెలు మేకలల్లో వచ్చే వ్యాధులు మరియు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నీలినాలుక, పారుడువ్యాధి, బొబ్బ వ్యాధులకు ఉచితంగా టీకాలు వేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి కోరారు.

# ఘనంగా శింగరకొండలో వరలక్ష్మి వ్రత మహోత్సవం

## - పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు - పూజల్లో పాల్గొన్న చైతన్య





**అద్దంకి , ఆగష్టు, 19 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం సామూహిక పూజాకార్యక్రమం జరిగింది. శ్రావణమాసం నాల్గవ శుక్రవారం సందర్భంగా ఆలయ అధికారులు, పెద్ద ఎత్తున సామూహిక పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూజ కార్యక్రమాలకు దేవస్థాన పరిసర గ్రామాలనుండి మహిళలు పెద్ద ఎత్తున హాజరై పూజలలో పాల్గొన్నారు. వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని నిర్వహించిన, సామూహిక పూజ కార్యక్రమానికి అద్దంకి వైసిపి ఇన్‌చార్జి, శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ఇ.ఒ. శ్యామల రఘునాధరెడ్డి, క్రిష్ణచైతన్యకు సాదర స్వాగతం పలికి పూజ కార్యక్రమాలను నిర్వహింపచేసి, వేదపండితులచే ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా పూజలలో పాల్గొన్న మహిళలకు దేవస్థానం వారు సమకూర్చిన తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# నేడు కొప్పెరపాడులో గడప గడపకు మన ప్రభుత్వం

**బల్లికురవ ,ఆగష్టు, 19 ప్రభాతవార్త**

మండలంలోని కొప్పెరపాడు సచివాలయ పరిధిలోని గ్రామములో శనివారం సాయంత్రం 3గంటలకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య హజరౌతారని మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటర్లు, కూడ హజరౌతారని ప్రకటనలో తెలిపారు.

# ఐదుగురిపై కేసు నమోదు

**అద్దంకి ,ఆగష్టు, 19 ప్రభాతవార్త**

మండలంలోని జార్లపాలెం గ్రామములో జె. బ్రహ్మారెడ్డి తనపై ప్రసన్న కుమారి, రామిరెడ్డి, పద్మతో కూడిన మొత్తం ఐదుగురు తనపై దాడి చేసి నోటితో కొరికారని, చేతి కర్రతో దాడి చేయగా, రక్త గాయం అయ్యిందని, అద్దంకి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటన గురువారం రాత్రి జరిగినట్లు ఫిర్యాదులో పెర్కొన్నారు.

# మహిళ ఫిర్యాదు, ఒకరిపై కేసు నమోదు

**అద్దంకి ,ఆగష్టు, 19 ప్రభాతవార్త**

మండలంలోని జార్లపాలెం గ్రామములోని టి. ప్రసన్నకుమారి అనే మహిళ పట్ల రాజారెడ్డి అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించి బెదిరిస్తున్నాడని మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయమై మహిళ గురువారం రాత్రి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఆనందోత్సవాలతో మొహరం ముగింపు వేడుకలు



**సీఎస్‌పురం, ఆగష్టు 19, ప్రభాతవార్త**

మండలంలోని డిజీపేటలో మొహరం ముంగిపు వేడుకలు శుక్రవారం ఆనందోత్సవాలతో నిర్వహించారు. డీజీపేట గ్రామంలో ఈనెల 16 నుంచి మొహరం వేడుకలు నిర్వహించారు. చివరి రోజైన శుక్రవారం వేకువ జామున పీర్లను ఎత్తుకున్న భక్తులు నిప్పులగుండం తొక్కారు. అనంతరం గ్రామంలో పీర్లను ఊరేగించారు. సాయంత్రం మేళతాళాలు, బాణసంచా పేలుళ్ల మధ్య ఉత్సాహ బరిత వాతావరణంలో యువకులు డ్యాన్సులు వేస్తూ పీర్లను గ్రామంలో ఊరేగించారు. అనంతరం గ్రామానికి వెలుపల ఉన్న పీర్ల చావిడిలో పీర్లను సా ్ననాలు చేయించి, ఆల్మిదాయో ఆల్మిదాస ఐసైదా అంటూ పాట పాడుకుంటూ పీర్లను పీర్ల చావిడికి చేర్చి ఉత్సవాలను ముగించారు. డీజీపేట పంచాయతీ పరిధిలోని ఆరు గ్రామాల ప్రజలతో పాలు, మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని పీర్ల ఊరేగింపును తిలకించారు.

# వైభవంగా బొడ్డురాయి సీతల యంత్రాలకు పూజలు

**సీఎస్‌పురం, ఆగష్టు 19, ప్రభాతవార్త**

మండలంలోని కోవిలంపాడు గ్రామంలో బొడ్డురాయి, సీతల యంత్రాలకు పూజా కార్యక్రమాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కోవిలంపాడు గ్రామంలో కొర్లపాటి అంకాలమ్మ తిరునాళ్ల మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా బొడ్డురాయి ప్రతిష్ఠ, సీతల యంత్ర ప్రతిష్ఠ, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులోభాగంగా శుక్రవారం బొడ్డురాయి, సీతల యంత్రాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు బ్రహ్మశ్రీ ఒరుగంటి సీతారామశర్మ ఆధ్వర్యంలో పూజారులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోవిలంపాడు యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

# ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి



**దొనకొండ, ఆగష్టు 19, ప్రభాతవార్త**

మండలంలోని ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని దొనకొండ మండల వ్యవసాయాధికారి లక్ష్మీనారాయణ సూచించారు. మండలంలోని కొచ్చెర్లకోట, మల్లంపేట గ్రామాల్లో ఉన్న పత్తి పంట నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేసి రైతులు సాగు చేసిన ప్రతి సెంటు విస్తీర్ణాన్ని తప్పకుండా నమోదు చేయాలని రైతు భరోసా కేంద్ర సిబ్బందికి ఆదేశించారు. పంట నమోదు వల్ల భవిష్యత్తులో చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటనష్టపోతే భీమా పథకం ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ సున్నా వడ్డీ, పంట ఉత్పత్తి కేంద్రాల దగ్గర అమ్ముకోవడానికి తప్పనిసరిగా పంట నమోదు అవసరమని చెప్పారు. రైతు భరోసా కేంద్ర సిబ్బందికి రైతులు సహకరించి నమోదు చేసుకోవాలని తెలిపారు. కౌలు రైతులు సీసీఆర్సీ కార్డు తీసుకోవాలని తెలియజేశారు. ఈనెల 31వ తేదీ లోగా నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈశ్వర్‌రెడ్డి, మురళి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# శుభకార్యాలలో పాల్గొన్న చైతన్య



**అద్దంకి , ఆగష్టు, 19 ప్రభాతవార్త**

అద్దంకి వైసిపి ఇన్‌చార్జి, శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య జె.పంగులూరు మండలంలోని నార్నేపాలెం గ్రామములో జరిగిన వేడుకల్లో శుక్రవారం పాల్గొన్నారు. మాజీ సొసైటీ అధ్యక్షుడు జాగర్లమూడి వెంకటరావు మనుమరాలు కరి లాస్విత ఓణిల వేడుకల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైతన్య వారిని ఆశ్వీరదించారు.

# నక్షత్రవనం పనుల వేగవంతం - చెట్ల తొలగింపు పనులు పూర్తి



**అద్దంకి , ఆగష్టు, 19 ప్రభాతవార్త**

శింగరకొండపై వేంచేసియున్న లక్ష్మీనరసింహాస్వామి దేవస్థాన వద్ద 2ఎకరాల్లో ఏర్పాటు చేసిన నక్షత్రవన పనులను గత వారంలో ప్రారంభించారు. వాటికి సంబంధించి 2ఎకరాల స్థలంలో చెట్ల తొలగింపు పూర్తి అయ్యేయి. వీటికి సంబంధించి ఆ భూమిని పనులనుకూడ కొనసాగిస్తున్నట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ నర్రావుల కొండలు వివరించారు. ఈ పనులను కూడ త్వరలో పూర్తిచేసి ఈ వర్షాకాలంలోనే 27రకాల మొక్కలతో నక్షత్రవనం సంబంధించి మొక్కలు నాటి వాటిని అభివృద్ధి చేసేందకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

## నేటి నుండి శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ఉచిత ప్రసాదాల పంపిణీ ప్రారంభం

**అద్దంకి ,ఆగష్టు, 19 ప్రభాతవార్త**

శింగరకొండపై వేంచేసియున్న లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో శనివారం నుండి ఆలయాన్ని సందర్శించిన ప్రతి భక్తునికి ఉచిత ప్రసాదాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆలయానికి నూతన పాలకమండలి ఏర్పడిన తరువాత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించ చేయడం విశేషం. ఆలయ పాలకమండలి దేవాలయ అధికారులు సంయుక్తంగా ఈ ఉచిత ప్రసాదాలను భక్తులకు అందించేందుకు ప్రణాళికను కూడ సిద్ధం చేసుకొని నేటి నుండి ప్రారంభించనున్నట్లు, చైర్మన్, ఇ.ఒ. నర్రావుల ఏడుకొండలు, కొటిరెడ్డిలు తెలిపారు.

# బస్సును ఢీ కొట్టిన కారు

## ఒకరు మృతి, మరో నలుగురికి గాయాలు - వైద్యసేవల కొరకు ఒంగోలు రిమ్స్‌కు తరలింపు



**కొరిశపాడు,ఆగష్టు, 19 ప్రభాతవార్త**

జాతీయ రహదారిపై తమ్మవరం రోడ్డు సమీపంలో శుక్రవారం తెల్లవారజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో నలుగురికి గాయాలైయ్యాయి. తెనాలికి చెందిన ఐదుగురు వ్యక్తులు, ఒకరు కె. కరుణకుమార్‌రెడ్డి, అబ్దుల్ రేహమాన్, కె. చందు, అబ్దూల్ రేహమాన్, సయ్యాద్ ఖాసీంలు అర్ధరాత్రి కారులో ఒంగోలు నుండి తెనాలికి బయలుదేరారు. ఒంటిగంట ప్రాంతంలో జాతీయ రహదారిపై మేదరమెట్ల సమీపంలోని తమ్మవరం వెళ్లె రహదారి వద్ద ముందుగా వెళుతున్న ట్రావెల్ బస్సును కారులో వెళుతున్న ప్రయాణిస్తున్న వీరు బస్సును ఒవర్‌టేక్ చేసే సమయంలో కారు అదుపు తప్పి బస్సును ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారు నుజ్జు అయిపోగా, అందులో ప్రయాణిస్తున్న కె. కరుణకుమార్‌రెడ్డి (33) అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మేదరమెట్ల ఎస్.ఐ. ఎం.వి శివకుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని కారులో ఇరుక్కుపోయిన నలుగురు వ్యక్తులను అతి కష్టంమీద బయటకు తీసి వైద్యసేవల కోసం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు.మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన కరుణకుమార్‌రెడ్డి ఒంగోలులో నివాసం వుంటున్నగా, గాయపడిన నలుగురు తెనాలి వాసులు.

# అక్రమంగా తరలిస్తున్న 336 మద్యం సీసాలు పట్టివేత



**కొనకనమిట్ల, ఆగష్టు 19, ప్రభాతవార్త**

మండలంలోని గొట్లగట్టు సమీపంలో పెద్దారికట్ల ప్రభుత్వ మద్యం దుకాణానికి అక్రమంగా తరలిస్తున్న 336మద్యం సీసాలను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు, డివిజన్ టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. పక్కా సమాచారంతో ఈ దాడులు నిర్వహించి పెద్దారికట్ల ప్రభుత్వ మద ం దుకాణంలో పనిచేస్తున్న సేల్స్‌మేన్, సూపర్‌వైజర్లు ఈ అక్రమ మద్యాన్ని తరలించే సమయంలో వారిని పట్టుకుని వారి వద్ద మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుందురు



**మార్కాపురం టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త**

సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రథమ స్తానంలో నలిచారని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. మార్కాపురంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పట్టణ అద్యక్షులు షేక్ ఇస్మాయిల్ స్థానిక క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందజేశారు. మార్కాపురం నియోజకవర్గంలోని 48 మంది బాదిథులకు రూ.15లక్షల 87వేల రూపాయల చెక్కులను బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి కింద అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు



**మార్కాపురం టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త**

కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. మార్కాపురం మండలంలోని శుక్రవారం నాడు రాయవరం గ్రామంలో మూడో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ ఉందుకు సాగుతూ వృద్దులను, మహిళలను అప్యాయంగా పలకరించారు. గ్రామంలో సమస్యలు ఉంటే తెలుసుకుని సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో కలిసి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సైనికులను జగనన్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పంపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోరెడ్డి అరుణాచెంచిరెడ్డి, జడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బండి లక్ష్మీదేవి, దేవెండ్ల లక్ష్మయ్య, గ్రామ ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, మండల అధికారులు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాయవరం గ్రామంలో స్పందన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుందురు



**మార్కాపురం టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త**

రాయవరం గ్రామంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. గడపగడపకు తిరుగుతున్న క్రమంలో ఇంటి స్థలం కొరకు 30 మంది దాక తము ఇల్లు మంజూరు కాలేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందిచి మూడో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగించే ముందుగా రాయవరం గ్రామ సచివాలయం01 నందు స్పందన కార్యక్రమం నిర్వహించి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి పరిశీలించి హౌసింగ్ డిపార్టుమెంట్ వారిని సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. తాము ఫిర్యాదు చేసిన వెంటనే ఎమ్మెల్యే చొరువ తీసుకున్నందుకు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# ఘనంగా గ్రామాల్లో శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు

**దొనకొండ, ఆగష్టు 19, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా ఆలయాల్లో పూజలు జరిగాయి. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న ఆనంద ఆశ్రమంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని పూలతో అందంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో ఉట్టికొట్టడం వంటి వేడుకలు ఆనందంగా జరుపుకుని గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ప్రసాదాలను పంపిణీ చేశారు.

# ఘనంగా క్రిష్ణాష్టమి వేడుకలు



**బల్లికురవ ,ఆగష్టు, 19 ప్రభాతవార్త**

క్రిష్టాష్టమి పర్వదిన వేడుకలు శుక్రవారం మండంలో ఘనంగా జరిగాయి. ఉదయం నుండి పూజలు నిర్వహణ, సాయంత్రం కోలాటం, భజన, ఉట్టికొట్టడం సంకీర్తనలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొనేందుకు యువకులు ఉత్సహం చేపారు. ఈ వేడుకలు నక్కబొక్కలపాడు, వేమవరం,చెన్నుపల్లి,ముక్తేశ్వరం, సోమవరప్పాడు, వైదన,కుకట్లపల్లి, ఉప్పమాగులూరు, కొప్పెరపాడు, తదితరగ్రామాలలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.

# జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణానికి డ్వాక్రా గ్రూపు ద్వారా రుణాలు



**మార్కాపురం టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త**

ప్రభుత్వం ద్వార అందరికి ఇళ్ళు పతకంలో ఇళ్ళ నిర్మాణాలు చేసుకునే వారికి డ్వాక్రా గ్రూపు మహిలలకు వైఎస్సార్ కేపీ పథకం ద్వారా వారికి ఆర్థిక వెసులుబాటును కల్పించడం జరుగుతుందని డీఆర్‌డీఏ పీడీ బాబురావు తెలిపారు. స్థానిక ఎస్సీ, బీసీ కాలనీలోని డ్వాక్రా బజారులోని వైఎస్సార్ కేపీ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతో పేదలందరికి ఇళ్ళు పథకంలో ఇళ్ళ నిర్మాణాలు చేసుకునే పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అవసరమైన ప్రతి ఒక్కరికి బ్యాంకుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న తోడు పథకం ద్వారా చిరు వ్యాపారులకు ఆర్థికంగా అండగా ఉంటుందని తెలిపారు. డ్వాక్రా గూపుల మహిళలు ఆర్థికంగా నిలబడేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. త్వరలోనే మహిళలు తయారు చేసిన వస్తువుల, ఇతర సామాగ్రిని అమ్ముకునేందుకు వీలుగా మహిళ మార్ట్‌లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్సార్ కేపీ ఏపీఎం పి.రమేష్‌బాబు, ఎలసీ కే.నాగభూషణం, సీసీ ఆశీర్వాదం, వీఓఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**జరుగుమల్లి, ఆగష్టు 19, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారికి భక్తులు అంగరంగ వైభవంగా సామూహిక వ్రతం నిర్వహించారు. కృష్ణాష్టమిని పురస్కరించుకుని మండలంలోనే కాక పలు మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యములను సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఆర్.శివశంకర్, దేవస్థానం కమిటీ చైర్మన్ పత్తిపాటి వెంకటేశ్వర్లు, పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# నట్టల నివారణ మందులు విధిగా తాపించాలి - డాక్టర్ అరుణ



**జరుగుమల్లి, ఆగష్టు 19, ప్రభాతవార్త**

జీవాల కాపరులు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు తాపించి జీవాల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని జరుగుమల్లి పశువైద్యాధికారిణి ఎం.అరుణ అన్నారు. మండలంలోని దావగూడూరు గ్రామంలో శుక్రవారం జీవాలకు నట్టల నివారణ మందులు తాపించారు. ఈ సందర్భంగా పశువైద్యురాలు మాట్లాడుతూ టీకాలు వేయించాలన్నారు. పశువులకు ప్రభుత్వం ద్వారా అందించే సబ్సిడీ టీఎంఆర్ దాణాను వాడిన పాల దిగుబడి పెరుగుతుందన్నారు. పశువులు జీవాల మేతకు ఉపయోగపడే జొన్నలు అందించాలని కాపరులు కోరగా.. జొన్నలు వచ్చిన వెంటనే అందిస్తామని వైద్యురాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అశోక్, నూకసాని శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

# ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్టు



**జరుగుమల్లి, ఆగష్టు 19, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పైడిపాడు గ్రామం శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురును జరుగుమల్లి ఎస్సై కే.సురేష్‌తనసిబ్బందితో కలిసిఅదుపులోకి తీసుకున్నారు . వారి వద్ద నుంచి రూ.39070 నగదును, 8 మోటారు బైకులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా జూదాలు, కోడి పందెలు లాంటివి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే సహించేది లేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ చిరంజీవి, కానిస్టేబుల్ చిన్న, చక్రవర్తిలు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు అందుతున్నాయా.. - గడపగడపకు మన ప్రభుత్వంలో మద్దిశెట్టి





**కురిచేడు, ఆగష్టు 19, ప్రభాతవార్త**

అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయా అని గ్రామస్తులను దర్శి ఎమ్మెల్యే మద్దిశెటి ్ట వేణుగోపాల్ అడిగి తెలుసుకున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి ఎమ్మెల్యే వెళ్ళి లబ్ధిదారులందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నా వైనాన్ని వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పలువురు గ్రామస్తులు గ్రామంలో మురుగు నీరు సరఫరా వ్యవస్థ సరిగ్గా లేదని, తగు చర్యలు తీసుకుని సైడు కాలువలు నిర్మించాలని కోరారు. గతంలో తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం బస్సులు నిలిపివేశారని అన్నారు. తమరు చొరువ తీసుకుని తిరిగి ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని కోరారు. బస్సు లేని కారణంగా గుంటూరు, నరసరావుపేట, ఒంగోలు వివిధ అవసరాలు నిమిత్తం వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తమ ఇళ్ల వద్ద తమ అభిమాన ఎమ్మెల్యేకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దర్శి ఏఎంసీ చైర్మన్ వైవి సుబ్బయ్య, కురిచేడు తహశీల్దార్ నాగుల్‌మీరా, ఎంపీడీఓ హనుమంతరావు, ఎంఈఓ ఆర్.వస్త్రాం నాయక్, వివిధ మండల శాఖ అధికారులు, కల్లూరు గ్రామ సర్పంచ్ నక్కా రామకృష్ణ, వైకాపా నాయకులు ఎన్నా బత్తిన సుబ్బయ్య, మాజీ ఎంపీపీ మేరువ సుబ్బారెడ్డి, కండే గంగయ్య, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు. అయితే ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. ఈ విషయమై పలువురు వైకాపా నాయకులు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు.

# ఘనంగా లక్ష్మీనారాయణ స్వామి 8వ వార్షికోత్సవ కళ్యాణ వేడుకలు



**సంతనూతలపాడు, ఆగష్టు 19, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలంలోని పి.తక్కెళ్ళపాడులో శుక్రవారం లక్ష్మీ నారాయణస్వామి 8వ వార్షికోత్సవ కళ్యాణ వేడుకలు జరిగాయి. తక్కెళ్ళపాడు మాజీ సర్పంచ్ బండారు లక్ష్మీ నారాయణ అలియాస్ కాంతయ్య ఈ వేడుకలను పర్యవేక్షించారు. లక్ష్మీ నారాయణస్వామి కళ్యాణ పూజల్లో మాజీ సర్పంచ్ బి.లక్ష్మీ నారాయణ, శేషమ్మ దంపతులు కూర్చున్నారు. వేదపండితులు యు.వెంకటశేషాచార్యులు, వారిప్రతినిధి బృందం కే.శ్రీనివాసరావు, ఎం.పవన్‌కుమార్‌లు ఈ కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపాడు సర్పంచ్ ఆలూరి సుశీల- వెంకటేశ్వర్లు దంపతులు, జడ్పీటీసీ దుంపా రవణమ్మ, మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, వైసీపీ నాయకులు బొల్లినేని కృష్ణయ్య, ఎం.శ్రీనివాసరావు, ఆలూరి ప్రసాద్, బి.చలపతిరావు, పి.బ్రహ్మయ్య తదితరులు ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గన్నారు.



# వైభవంగా గోకులాష్టమి వేడుకలు

## - పలు విద్యాసంస్థలలో చిన్నారులతో కృష్ణుని అలంకరణ

## - పలు దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





**ఒంగోలు కల్చరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త**



శ్రావణమాసం అష్టమి శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా నగరంలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్థానిక ఐశ్వర్యనగర్‌లో శ్రీ మురళీకృష్ణ మందిరంలో, జయరాం టాకీస్ దగ్గర ఉన్న గోశాల కృష్ణ మందిరంలో, స్థానిక గోపాల నగరంలోని కృష్ణ మందిరంలో, గుంటూరు రోడ్డులోని ఇస్కాన్ టెంపులలో, కేశవస్వామి పేటలోని ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానంలో, మంగమూరు రోడ్డులోని ఆశ్రమం దగ్గర ఉన్న గోశాల శ్రీరాధా గోవిందా ఆశ్రమంలో, ఒంగోలు కొండమీద శ్రీగిరి దేవస్థానంలో కొప్పల్లోని ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానంలో ప్రాత:కాలమున ఆలయ అర్చక స్వాములు స్వామివారి మూలవిరాట్లకు సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో పుష్పాలంకరణ గావించి నవహారతులతో భక్తులకు శ్రీకృష్ణ భగవానుని దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆలయ అర్చక స్వాములు చేత తీర్థప్రసాదాలు స్వీకరించి వారి వేద ఆశీర్వచనం తీసుకున్నారు. కొప్పల్లోని చెన్నకేశవస్వామి, కేశవస్వామి పేటలోని దేవస్థానాల్లో స్థానిక ఎమ్మెల్యే మూడు జిల్లాల కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి ధర్మపత్ని శచిదేవి, నగర మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కార్పోరేటర్లు నీలం రాజు సరోజ, తదితరులు శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు వేద పురోహితుల చేత వేద ఆశీర్వచనం తీసుకున్నారు. కేశవ క్షేత్రం కొప్పోలు చెన్నకేశవస్వామి తొమ్మిది కేజీల నవనీతం స్వామివారి మూల విరాట్లకు తొమ్మిది రకాల డ్రై ఫ్రూట్స్‌తో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీరాధా గోవిందాశ్రమంలో శ్రీకృష్ణరాదులకు 108 రకాల నైవేద్యాలు స్వామి అమ్మవారికి నివేదించారు. శ్రీగిరిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోశాలలోని గోవులకు మహిళా భక్తులకు కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి 21 రకాల ప్రసాదాలు నివేదన చేశారు. స్థానిక అపెక్స్ స్కూల్ నిర్వాహకులు చిన్నారుల చేత శ్రీకృష్ణుని వేషధారణలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## - ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు




**పొదిలిటౌన్,ప్రభాతవార్త**

శ్రీ పొదిలి కొండ లక్ష్మీనరసింహ స్వామి వారి శ్రీ కృష్ణ గోసంరక్షణ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక దర్శిరోడ్డులోని గోశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గోపూజ,విష్ణు సహస్రనామ పారాయణము,గాయత్రిహోమములను నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం మహిళలు గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన కోలాట కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.గోవులకు పసుగ్రాసం అందించిన దాతలకు శ్రీ కృష్ణగోసంరక్షణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు.మహిళలు,పురుషులు వేరు వేరుగా ఉట్లు కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.సాయంత్రం గోతులాభారం నిర్వహించారు.ఈ గోతులాభారంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వారి జన్మనక్షత్రం ప్రకారంధాన్యంతో పాటుఎండు,పచ్చిగడ్డిని సమర్పించారు.ఆయా కార్యక్రమాల్లో శ్రీకృష్ణ గోసంరక్షణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులుఅప్పల వెంకట సత్యనారాయణ, అధ్యక్షులు యాదాల వెంకట మోహన్‌రావ్,ప్రధాన కార్యదర్శి మద్దాళి కేశవరావు,కోశాధికారి కాకుమాని రాఘవరావు,గౌరవ సలహాదారులు అంగులూరి నాగరాజు,ఆకుపాటి లక్ష్మణ,జిల్లా కాపు సంఘం అధ్యక్షులు శ్రావణి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిపి వెలిశెట్టి విజయగౌరి,జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్,మాజీ నిర్మమహేశ్వరస్వామి ట్రస్టుబోర్డు చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,మాజీ మండల టిడిపి అధ్యక్షులు య ర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,జిల్లా అధ్యక్షులు గొలమారి చెన్నారెడ్డి,క్లాస్‌వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి,మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి,పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మర్రిపూడి ఎంపిపి వాకావెంకటరెడ్డి,మాజీఎంపిపికోవిలకుంట్ల నరసింహారావు,మాజీజడ్పిటిసి వి సాయిరాజేశ్వర రావు,నాయకులు యక్కలి శేషగిరిరావు,గునుపూడి చెంచు సుబ్బారావు,వెలిశెట్టి నారాయణ,బిసి సంఘం నాయకులు పొల్లా నరసింహారావుయాదవ్,లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# గడపగడపలో వరికూటికి ఘనస్వాగతం

**పొన్నలూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త**




గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు కొండపి నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జి వరికూటి అశోక్‌బాబు మాలపాడు సచివాలయం పరిధిలో మాలపాడు చెంచుపాలెం, లింగంగుంట, మూలవారి పల్లె, గ్రామాలల్లో పర్యటించి ప్రజలకు ముందుగా కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు కరపత్రం అందించి వివరించారు. ప్రతి గడపకు తిరిగే సందర్భంలో సంక్షేమ పథకాలు ఏదైనా కారణం చేత అందనితో వాలంటీర్ల ద్వారా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ప్రతి పేదవాని కళ్లల్లో సంతోషం చూడాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ మూడున్నర సంవత్సరంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు 95 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన వాగ్దానాలు కాకుండా హామీ ఇవ్వని అనేక పథకాలను అందించిన ఘనత ఈ దేశంలో వైసీపీ ప్రభుత్వందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరిగిరి శ్రీదేవిగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండబత్తిన మాధవరావు, వైసీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, చెరుకూరు సొసైటీ అధ్యక్షులు వరికూటి చిన్న కొండారెడ్డి, స్థానిక నేతలు వినోద , ఏడుకొండలు, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనే మాగుంట కుటుంబ లక్ష్యం

## - మాగుంట శ్రీనివాసులురెడ్డి

**సింగరాయకొండ, ఆగస్టు 19, ప్రభాతవార్త**




ప్రజలకు ఉపాధి కల్పించి వారి జీవన అభివృద్ధికి తోడ్పడటమే మాగుంట కుటుంబ లక్ష్యం అని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు తెలిపారు. సింగరాయకొండలోని మాగుంట పెరల్స్ డిస్టులరీస్ పరిశ్రమ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి ఏ కార్యక్రమం చేపట్టిన భారీ స్థాయిలో చేపడతారని 25 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో పరిశ్రమ స్థాపించాలని భారీ స్థాయిలో ఈ మండల ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలని ఆలోచించడం వల్ల ఎంతో మందికి ఈ పరిశ్రమ జీవనాధారం అయిందని తెలిపారు. త్వరలో 3వేల మంది కార్మికులకు ఉపాధి కల్పించడం కోసం కృషిచేస్తామని తెలిపారు. వ్యాపార సంబంధాలే కాకుండా ప్రకాశం జిల్లాతో మాగుంట కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని ఈ ప్రాంత ప్రజలు మా కుటుంబపై ఎంతో ఆదరణ చూపారని కృతజ్ఞతలు తెలుపుకున్నారు.. రాజకీయంగా, పరిశ్రామికంగా మాకు తోడు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల ప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

**సాయిబాబాను దర్శించుకున్న మాగుంట :**



సింగరాయకొండ మండలంలోని పాకల గ్రామంలో నూతనంగానిర్మించిన సాయిబాబాదేవాలయం అంకురార్పణ కార్యక్రమంలో ఒంగోలుఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటువైద్యవిభాగ అధ్యక్షులుబత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, సీలం రాము, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతన్నల తలరాతలు మార్చిన ఘనుడు జగనన్న - బాచిన కృష్ణచైతన్య

## - చవటిపాలెంలో ఆప్యాయతల నడుమ చివరి గడప వరకు గడపగడపకు ప్రభుత్వ కారక్రమం

**అద్దంకిరూరల్ ,ఆగస్టు 19 ,ప్రభాతవార్త**



చేనేత కుటుంబాల తలరాతలు మార్చిన ఏకైక రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి అని చవటిపాలెం గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్రశాప్ నెట్ చైర్మన్ మరియు వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్ చార్జి బాచిన కృష్ణచైతన్యకు చవటిపాలెం చేనేత కుటుంబాల వారు తమ మనోభావాలను వెల్లడించారు.గ్రామంలో శుక్రవారం గడడప గడపకు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన చైతన్యకు ఘనంగా స్వాగతం పలికారు.నాడు జగనన్న నేను విన్నాను నేను ఉన్నాను అనే నినాదంతో ముఖ్యమంత్రి పీఠం ఎక్కగా నేడు నేను మీకున్నాను అంటూ కృష్ణచైతన్య గతంలో గడడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం పర్యటనలో మిగిలిన ఇంళ్ళ నుండి కార్యక్రమం ప్రారంభించి ఇంటింటికి వెళ్ళి ఆయా కుటుంభంలో ఒకరిలా అన్నా అక్కయ్య , తాతాయ్య, చెల్లెమ్మ, బామ్మా అంటూ వారి యోగక్షేమాలు అడిగి తెలుకున్నారు.ఆయా కుటుంబాలకు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి చేకూరిన లబ్దిని వివరించారు. నియోజకవర్గ నేత తమ ఇంటికి వచ్చి తమ యేగక్షేమాలగురించి విచారించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని చవటిపాలెం ప్రజలు సతోషంగా చైతన్యకు అభిమానం చాటుకుంటున్నారని కొనియాడు.పర్యటనలో చైతన్య గత రెండున్నర ఏళ్లుగా ప్రభుత్వం అమలు పరచిన పథకాలలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ప్రతి కుటుంభంలోనూ కుటుంభ పెద్దలను పిల్లలను పలకరిస్తూ స్థానిక పరిస్థితులు వాలంటీర్ల పనితీరు, జగనన్న మానసపుత్రిక సచివాలయ వ్యవస్థవల్ల వనగూరుతున్న ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు.చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరిని ఆప్యాయతగా పలుకరిస్తూ కృష్ణచైతన్య కలసి గత రెండున్నర ఏళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన ప్రభుత్వ లబ్దిని వివరించి మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వవలసిందిగా స్థానికులకు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బాచినకృష్ణచైతన్యతో పాటు మండల నాయకులు అట్లా పెద్దవెంకటరెడ్డి,జడ్పీటీస అడవిశ్రీనివాసరావు, ఇప్పల అప్పిరెడ్డి, నాగిరెడ్డి, ముసలారెడ్డి, మేదేపల్లి శ్రీనివాసరావు,బండి కోటిరెడ్డి, స్లజల పిచ్చిరెడ్డి, తేలప్రోలు వెంకట్రావు, చవటిపాలెం సర్పంచ్ గూళ్ల ఏడుకొండలు,ఎంపీటీసీ రాధాకృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ గూళ్ల చెన్నయ్య, తంగేడు మల్లి సర్పంచ్ రంగనాథబాబు, గూళ్ల రంగయ్య, చొప్పా వెలంగిరాజు, జి.ఉమామహేశ్వరరావు, అంకమ్మరావు, ఊట్ల నాగేశ్వరరావు, వెల్లలచెరువు వ్యవసాయసహకరా పరపతి సఘం అధ్యక్షులు చింతా శ్రీధర్,అడవిపాలెం సుబ్బారెడ్డి, ఓసామా,పరిటాలవారిపాలెం సర్పంచ్ కొండలు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# గడప గడపకు సంక్షేమ ఫలాలు - బాచిన కృష్ణచైతన్య

## - బల్లికురవ మండలం ఎస్ ఎల్ గుడిపాడులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో చైతన్య

**బల్లికురవ ఆగస్టు 19 ప్రభాతవార్త**



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు గడప గడపకు అందిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికే దక్కిందని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజక వర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బల్లికురవ మండలం ఎస్ ఎల్ గుడిపాడు గ్రామంలో స్థానిక నాయకులు అధికారులతో కలసి బాచిన కృష్ణచైతన్య పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు నాయకులు వాలంటీర్లు తో గడప గడపకు వెళ్ళిన కృష్ణ చైతన్యకు స్థానికులనుండి ఘన స్వాగతం లభించింది. ప్రతి ఇంటికి గత మూడేళ్లుగా ఆయా కుటుంబాలకు ప్రభుత్వ పథకాలనుండి చేకూరిన లబ్దిని పదకాల వారిగా వివరిస్తూ పర్యటించారు. ప్రభుత్వ పనితీరుగురించి అడిగితెలుకున్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల పనితీరు, తదితర వివరాలను అడిగి తెలుకున్నారు. ప్రభుత్వ పనితీరు, వాలంటీర్ల ఎసవల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వనర్ చింతల పేరయ్య, గ్రామ, మండల నాయకులు అధికారులు బాచిన కృష్ణచైతన్య యూత్ సభ్యులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొప్పెరప్పాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

బల్లికురవ మండలం వి.కొప్పెరప్పాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శనివారం నుండి రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పాల్గొంటారని ఆయన వ్యక్తిగత కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**ఉలవపాడురూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త**



కుటుంబ కలహాలతో ఉరివేసుకుని వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక పోలీసు, వీఆర్వో చెప్పిన వివరాల ప్రకారం.. మండలంలోని చాగల్లు గ్రామంలో బీసీ కాలనీకి ఎందిన జంపాని వెంకటకృష్ణ(30) గురువారం రాత్రి 11.30 సమయంలో అదే గ్రామానికిచెందిన తన స్నేహితుడికి ఫోన్ చేసి చనిపోతున్నట్లు చెప్పాడు. హుటాహుటీన వచ్చిన స్నేహితుడు కుటుంబ సభ్యులతో కలిసి వెంకటకృష్ణ ఉన్న గది తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్లగా అప్పటికే ఫ్యాన్‌కు ఉరేసుకున్నారు. కొన ఊపిరితో ఉన్న సదరు వ్యక్తిని 108లో ఉలవపాడు సీహెచ్‌సీకి తీసుకువచ్చారు. ఎరుగైన వైద్యం కోసం పక్క మండలమైన సింగరాయకొండలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించడంతో మృతదేహన్ని గ్రామానికి తరలించారు. మృతుడికి భార్య, 5ఏళ్ల కుమారుడు ఉన్నారు. స్థానిక వీఆర్వో శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై త్యాగరాజు చెప్పారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# శివాలయంలో వరలక్ష్మి వ్రతం

**వలేటివారిపాలెం ఆగస్టు 19, ప్రభాతవార్త**



మండలంలో శుకృవారం వరలక్ష్మివ్రతం కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహంచారు. వరలక్ష్మివ్రతంతో పాటు శ్రావణ శుకృవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో దేవాలయాలకు వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో బాగంగా వలేటివారిపాలెం సమీపంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో అంకభూపాలపురం, చుండి, వలేటివారిపాలెం, పోలినేనిపాలెం, లింగపాలెం తదితర గ్రామాలకు చెందిన మహిళలు పెద్దఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజారి చంద్రకాంత్ వీరిచే ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయాధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధి యోగానాండ్ తదితరులు పాల్గొన్నారు.

# 20న ప్రత్యేక రెవిన్యూ సదస్సు

**వలేటివారిపాలెం ఆగస్టు 19, ప్రభాతవార్త**



చుక్కల భూముల క్రమబద్దీకరణ,నిషేదిత భూములు తొలగింపు తదితర అంశాలపై ఈ నెల 20న ప్రత్యేక రెవిన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు స్థానిక తహసిల్దార్ కెవిబిటి సుందరమ్మ తెలిపారు.నెల్లూరు జిల్లాకలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10.30నుంచి సాయంకాలం 5 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమానికి సంబందిత సిబ్బంది పూర్తి రికార్డులతో హాజరుకావాలని ఆమె ఓ ప్రకటనలో తెలిపారు.

# భక్తి శ్రద్దలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



## - కృష్ణుడు జననం 5,252 ఏళ్ల క్రితం

**వలేటివారిపాలెం ఆగస్టు 19, ప్రభాతవార్త**

శ్రీకృష్ణుడి జన్మదినాన్ని మండల ప్రజలు శుకృవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కృష్ణాష్టమి సందర్భంగా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్యంగా అయ్యవారిపల్లె, అంకభూపాలపురం, పోకూరు, బొ ంతవారిపాలెం,కాకర్లపాలెం తదితర గ్రామాలలో యాదవసామాజికవర్గం ఈ పండుగను ప్రత్యేకంగా జరుపుకున్నారు.శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఆయన పుట్టుపూర్వోత్తరాలపై చర్చించుకున్నారు.ఇతిహాసాల ప్రకారం కృష్ణుడు క్రీ.పూ.3228వ సంవత్సరం,జూలై 18వ తేదీ బుధవారం మధురలో వసుదేవుడు,దేవకిల దంపతులుకు శ్రావణమాసంలో అర్ధరాత్రి జన్మించారు. కాగా నందుడు,యశోదలు ఆయనను పెంచి పెద్దచేశారు.సుభద్ర ఈయన సోదరి బలరాముడు ఈయన సోదరుడు. 125సంవత్సరాలు జీవించి క్రీ.పూ.3102వ సంవత్సరం ఫిబ్రవరి 18న మృతి చెందారు.ఆయనకు రుక్మిణి సత్యబామ, జాంబవతి,కాళింది, మిత్రవింద, నగ్నజితి,భద్ర,లక్ష్మణ అను 8మంది బార్యలుతో ఆయన జీవితం సాగింది.నిత్యం ఆయన జీవితం అనేక సంఘర్షణలతోకూడినదని ఇతిహాసాలద్వారా తెలిస్తుందని పలువురు చెప్పున్నారు.

## సీఎం జగన్ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సంతనూతలపాడు, ఆగస్టు 19, ప్రభాతవార్త**



ఈనెల 24న చీమకుర్తికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాకను పురష్కరించుకుని ఏర్పాటు చేసిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం మద్దిపాడు కేంద్రంలో వైసీపీ మద్దిపాడు మండల కన్వీనర్ మండవ అప్పారావు తదితరులు ఆవిష్కరించారు. సీఎం సభను జయప్రదం చేయాలని అప్పారావు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వికోటిరెడ్డి, సంజీవరావు, సురేష్, వెంకటరావు, సర్పంచ్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట వేసిన ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి

**యర్రగొండపాలెం,ఆగస్టు19,ప్రభాతవార్త**



పంట వేసిన ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని మండలవ్యవసాయఅధికారి పి.వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మండలంలోని వెంకటాద్రిపాలెం,గంజివారిపల్లె,వీరభద్రపురం, గ్రామాలలో పంట నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఆర్బికే పరిధిలోని ఈ క్రాప్ నమోదుచేయాలనిసిబ్బదికిసూచించారు. రైతులందరూ కూడా ఈ పంట చేయించుకుంటేనే ఇన్పుట్ సబ్సిడీ గానీ,పంటల భీమా కాని,పండించిన పంట గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలన్న,బ్యాంకు ద్వారా రుణం పొందాలన్నా ఈ క్రాప్ సర్టిఫికేట్ ఉంటేనే ఇవన్ని వీవుతుందని కాబట్టి రైతు భరోసా కేంద్రం సిబ్బందితో కలిసి రైతులు వారు వేసిన పంటలను ఈ కర్షక్ యాప్ నందు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.కౌలు రైతులు కూడా పంట నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బికే సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉట్టికొట్టే వేడుకలు



**సంతనూతలపాడు, ఆగస్టు 19, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని చిన్నకరణం బజారు, అంకమ్మ గుడి బజారు నందు గల ఉత్తరం బజారులో యాదవ సంఘం, యాదవ యువజన సంఘంల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నకరణం బజారు నందు ప్రత్యేకంగా కృష్ణాష్టమి పూజలు నిర్వహించారు. వేదపండితులు సాయిరామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైభవంగా ఉట్టి కొట్టే వేడుకలు నిర్వహించారు. మహిళలు, ప్రజలు ఈ వేడుకల్లో తిలకించేందుకు తరలివచ్చారు.

# టీడిపి బలోపేతానికి మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్ సమీక్ష

**సంతనూతలపాడు, ఆగస్టు 19, ప్రభాతవార్త**



రాబోవు ఎన్నికల్లో టీడీపీ బలోపేతానికి శుక్రవారం సంతనూతపాడు కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సమావేశానికి మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు అధ్యక్షత వహించారు. వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలపై బాదుడే బాదుడు కార్యక్రమాన్ని గ్రామగ్రామన నిర్వాహించాలన్నారు. క్లష్టర్ యూనిట్, బూత్ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. చంద్రబాబునాయుడితో పలు అంశాలు ప్రస్తావించినటుల తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి నరసింహారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవి, టీడీపీ నాయకులు ఎం.శ్రీనివాసరావు, పీఎన్ చౌదరి, కే.పద్మ, కే.శ్రీలత, ఎన్.ఝాన్సీ , సీహెచ్ వెంకట సుబ్బయ్య, కే.గోపికృష్ణ, జే.వంశీకృష్ణ పాల్గొన్నారు

## రాబోవు ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి టీడిపి బలోపేతానికి నడుంబిగించాలి

**సంతనూతలపాడు, ఆగస్టు 19, ప్రభాతవార్త**



రాబోవు ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి టీడీపీ బలోపేతానికి నడుం బిగించాలని సంతనూతలపాడు టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మద్దిపాడు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఇంఛార్జిలు బూత్ ఇంఛార్జిల సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశానికి మద్దిపాడు మండల టీడీపీ అధ్యక్షులు మండవ జయంతిబాబు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దిగజారి పోయిందని విజయ్‌కుమార్ ఆరోపించారు. రాష్ట్ర ప్రజల్లో జగన్ పట్ల వ్యతిరేకత పెరిగిపోయిందన్నారు. ముఖ్యంగా వైసీపీ కార్యకర్తల్లో దీనిపై నిరాశభావం ఏర్పడిందన్నారు. ఐక్యతతో పనిచేసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మద్దిపాడు మండల ప్రధాన కార్యదర్శి రామలింగం, నాగన్న పాలెం సర్పంచ్ కే.విజయ్, టీడీపీ నాయకులు శ్రీనివాసరావు, బూత్ లెవల్ ఇంచార్జిలు తదితరుల పాల్గొన్నారు.

# కౌలు రైతు కార్డులు మంజూరులో అలసత్వం వహించరాదు

**దర్శి, ఆగస్టు 19, ప్రభాతవార్త**



దర్శి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు దర్శి మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాస రావు, కనిగిరి ఆర్డీఓ సందీప్, మండల ఏవో బాలకృష్ణనాయక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామంలో ఉన్నటువంటి కౌలు రైతులను వెంటనే గుర్తించి వారికి కౌలు రైతు కార్డులను జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. అదే విధంగా కౌలు రైతులకు కౌలు రైతు కార్డు ఉంటేనే రైతు భరోసా మద్దతు ధరకు పంట అమ్ముకోవాలన్న ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు పంటనష్టం వాటిల్లినప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక పలసాయం అందాలన్నా కౌలు రైతు కార్డు ఎంతో ముఖ్యమని చెప్పారు. కౌలు రైతులకు కార్డులు జారీ చేసే విషయంలో జాప్యం లేకుండా చేయాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్నటువంటి గ్రామ వ్యవసాయ సహాయకులు మీ పరిధిలోని కౌలు రైతులను గుర్తించి రెవెన్యూ శాఖ వారికి నివేదిక అందించాలని తెలియజేశారు. అదే విధంగా క్షేత్రస్థాయిలో సాగులో ఉన్నటువంటి పంటలను వెంటనే పంట నమోదు చేయాలని, పంట నమోదుపై రైతు సోదరులకు అవగాహన కల్పించాలని పంట నమోదు చేయకపోతే ఎటువంటి నష్టం వాటిల్లుతుందో వాటి గురించి పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# పంట నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

**దర్శి, ఆగస్టు 19, ప్రభాతవార్త**



2022 ఖరీఫ్‌కి సంబంధించి పంట నమోదు పక్రియను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, పంట నమోదు చేసుకోవడం వలన పంట నష్ట పరిహారం, క్రాఫ్ ఇన్సురెన్స్ ధాన్యం అమ్ముకోవడంకు ఉపయోగ పడుతుందని అగ్రికల్చర్ ఆఫీసర్ స్వామి అన్నారు. పంట నమోదు పక్రియలో అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌తో పాటు రెవెన్యూ డిపార్టుమెంట్(జాయింట్ అజమాయిషీ) ద్వారా జరుగుతుంది. పంట నమోదు కార్యక్రమంలో పాల్గొనే సిబ్బంది ఇందుకు కావాల్సిన డాక్యుమెంట్స్ రైతు యొక్క పట్టాదారు 1బి,ఆధార్, బ్యాంకు అకౌంట్, అప్లికేషన్ ఫామ్ తీసుకుని రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**దర్శి, ఆగస్టు 19, ప్రభాతవార్త**




దర్శి, ముండ్లమూరు మండలాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శి గడియారస్తంభం సెంటర్లో యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దర్శి, ముండ్లమూరు రెండు మండలాల్లోని పలు గ్రామాల్లో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రైవేటు స్కూలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం నిర్వహించారు.

## సుందరాచారికి అరుదైన గుర్తింపు రావడం అభినందనీయం

**దర్శి, ఆగస్టు 19, ప్రభాతవార్త**

గుంటూరుకు చెందిన మా మిత్రుడు సీనియర్ న్యూ ఎరాలజిస్ట్ ఆచార్య సుందరాచారికి అరుదైనగౌరవం దక్కడం మంచి పరిణామం అని అన్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన అమెరికన్ అకాడమి ఆఫ న్యూరాలజీ ఫెలోషిప్ ఇచ్చింది. ఇది అతి కొద్ది మంది న్యూరాలజిస్టులకు మాత్రమే ఇస్తారు. పరిశోధన రంగంలో కృషి, కొత్త జబ్బులు గుర్తింపు, విద్యార్థి వైద్యులకు శిక్షణ, రోగులకు అందిస్తున్న సేవలను పరిగణిలోకి తీసుకుంటారు. గతంలో ఫెలోషిప్ నకు ఎంపికైన వైద్యుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అకాడమి డైరక్టర్లు చర్చించి ఆమోదించిన అనంతరం ఫెలోషిప్‌ను ఇచ్చినట్లు అకాడమీ అధ్యక్షులు అవి టూజర్ బుధవారం జారీ చేసిన ఉత్తర్వులు పేర్కొన్నారు. ఇంతటి గుర్తింపు రావడం అభినందనీయమని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు, వేముల మాజీ ఎంపీటీసీ నల్లగట్ల ఈశ్వరాచారి తెలిపారు.

## సెల్ఫ్ లెర్నింగ్ బుక్ ఆవిష్కరణ

**ఒంగోలు టౌన్, ఆగష్టు 19,ప్రభాతవార్త**



స్థానిక శ్రీనగర్ కాలనీ లోని జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ నందు ఆంగ్ల అధ్యాపకులు దేవన బోయిన సుధాకర్‌రావు వ్రాసిన సెల్ఫ్ లెర్నింగ్ బుక్‌ను ప్రముఖ కవి కత్తి కళ్యాణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జానుడి డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ మాట్లాడుతూ ప్రాథమిక విద్యాదశలోనే ఆంగ్ల భాషలో ప్రావీణ్యం సాధిస్తే ఉన్నత విద్య సులభతరం అవుతుందని, సెల్ఫ్ లెర్నింగ్ బుక్‌తో విద్యార్థులు ఆంగ్ల భాషను నేర్చుకునేలా తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో ఎఙ్రాశాస్త్రి, ధర్నాసి చిరంజీవి, డాక్టర్ ఎం దేవప్రసాద్, జాలాది మోహన్, చప్పిడి కోటేశ్వరరావు, బ్రహ్మానందం, రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ నియంత్రణ మన చేతుల్లోనే

**ఒంగోలు టౌన్, ఆగష్టు 19,ప్రభాతవార్త**



స్థానిక సుందరయ్య భవన్ రోడ్డు లోని కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు షుగర్ వ్యాధి-ఇతర రోగాల పై ప్రభావం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ మంచి ఆహార అలవాట్లు కలిగి ఉండి నిత్యం వ్యాయామం పాటిస్తే డయాబెటిస్ రాదనే చెప్పాలని, ఆరోగ్య క్రమశిక్షణ లేక డయాబెటిస్ వచ్చినా ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు.క్రమం తప్పకుండా మందులు వాడుతూ వ్యాయామం చేస్తే డయాబెటిస్ నియంత్రణ ఉంటుందని, క్రమశిక్షణ తప్పితే కంటి, కిడ్నీ, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పేషంట్‌లు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కనిగిరి, ఆగష్టు 19, ప్రభాతవార్త**



కనిగిరి ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ కనిగిరి జీప్ సెంటర్‌లో కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కమలాకర్ ఆచారి అనే వ్యకి ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. కావునా ఆ కుటుంబానికి కనిగిరి కార్ యూనియన్ సభ్యులు, డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అందరూ కలసి ఆ కుటుంబానికి రూ.30వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## చింతలచెరువును కలిసిన ముళ్లపాడు వైసీపీ శ్రేణులు

**కనిగిరి, ఆగష్టు 19, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డికార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసలంలో కలిసిన సీఎస్‌పురం మండల ముళ్లపాడు పంచాయతీ వైసీపీ నాయకులు మురళియాదవ్, చింతం నారాయణ, సత్యం యాదవ్, గుడిపాటి రామయ్య, గుడిపాటి లక్ష్మయ్య, వెలుతుర్ల వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, ఎర్రయ్య, బీవీ రెడ్డి, మాదాల నరసయ్య, గిద్ద గురవయ్య, ఎస్‌కే షరీఫ్, మాదిరెడ్డి కోటిరెడ్డి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## దేవస్థానంలో గోపూజ

**కనిగిరి, ఆగష్టు 19, ప్రభాతవార్త**



కనిగిరి శ్రీషిర్డీ సాయిబాబా దేవస్తానంలో శ్రావణ శుక్రవారం, కృష్ణాష్టమి సందర్భంగా సాయంత్రం గోపూజ నిర్వహించారు. ఉభయ దాతలుగా గోనుగుంట్ల అనిల్ దంపతులు, రామనబోయిన శ్రీనివాసులు దంపతులు పాల్గొన్నారు. అనంతరం సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం జరిగింది. శ్రీకృష్ణ భగవానునికి సహస్రనామార్చన చేశారు. కృష్ణుడు రాధిక వేషధారణలలో చిన్నారులు, వారికి వేదపండితులు ఆశీర్వచనం చేశారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు. ఈ కార్యక్రంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, వీసీ రామశాస్త్రి, ఈర్ల గురవయ్యలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన శ్రీరామ మొహరం

**కనిగిరి, ఆగష్టు 19, ప్రభాతవార్త**



ఏపీఎస్ఆర్టీసీ కనిగిరి డిపోలో అసిస్టెంట్ మేనేజర్(పర్సనల్) ఉద్యోగిగా పనిచేస్తున్న చిలకల రాణి తల్లి, జయకుమార్ భార్య మొహరం(72) కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మధ్యాహ్నం కనిగిరి హాస్పిటల్ నందు తుదిశ్వాస విడిచారు. ఆమె ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గుర్తింపు పొంది విరమణ పొందారు. విషయం తెలుసుకున్న కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ శుక్రవారం పార్థిక దేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళ్లులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట గుడ్‌హెల్ప్ ఫౌండేసన్ రమేష్‌బాబు, ప్రజా రవాణా శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రిమ్స్‌లో వైద్య సేవలు అధ్వాన్నం

- రోగుల పట్ల నిర్లక్ష్యం
  సమయపాలన పాటించని వైద్యులు, మందుల కొరత
- ఆసుపత్రిలో పడకేసిన పారిశుద్ధ్యం, కుక్కల స్వైర విహారం
- మౌలిక వసతులు, సదుపాయాలు కొరత
- రిమ్స్‌లో జనసేన కార్పోరేటర్ మలగా రమేష్ బృందం పర్యటన







**ఒంగోలు, ప్రభాతవార్త**

కార్పోరేటర్ తరహాలో ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు అందిస్తున్నామని వైకాపా ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే కాని, ఆచరణలో మాత్రం అది శూన్యమని జనసేన కార్పోరేటర్, నగర అధ్యక్షులు మలగా రమేష్ ధ్వజమెత్తారు. జిల్లా కేంద్రమైన రిమ్స్ వైద్యశాలలో వైద్య సేవలు అధ్వాన్నంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన నేతలతో కలిసి శుక్రవారం మలగా రమేష్ రిమ్స్ వైద్యశాలను సందర్శించి, వైద్యసేవలు అధ్వాన్నంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు అందే విధానాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మలగా రమేష్ మాట్లాడుతూ రిమ్స్‌లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయన్నారు. పారిశుధ్యం, వసతులు, మౌలిక సదూపాయల కల్పనలో ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. పేదోడికి పెద్దాసుపత్రిగా ఉన్న రిమ్స్ పరిస్థితి నేగు ఆగమ్యగోచరంగా మారిందన్నారు. రిమ్స్ ఆవరణలో కుక్కల బెడద వైద్యశాలకు వచ్చే ప్రజల్లో భయాందోళన కలిస్తోందన్నారు. తాగేందుకు మంచినీరు కూడా దొరకని పరిస్థితి చూస్తుంటే వైకాపా పాలన ఎలా ఉందో అర్థమైపోతుందన్నారు. గుండె, క్యాన్సర్, కీళ్ల మార్పిడి వంటి పెద్ద రోగాలకు వైద్య సేవలు అందడం లేదన్నారు. వైద్యుల కొరత వెంటాడుతుందన్నారు. ఉన్న వైద్యులు సమయపాలన పాటించడం లేదని ధ్వజమెత్తారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలకు రిమ్స్‌లో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయన్నారు. మందుల కొరత కూడా అధికంగా ఉందన్నారు. బయట మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయని రమేష్, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, నగర ప్రధాన కార్యదర్శులు మార్టూరి మణి, పల్లా ప్రమీల, నగర కార్యదర్శులు గోవింద కోమలి, గోలకారం మనోజ్, టంగుటూరి శ్రీను, ఆకుపాటి ఉషా, గంధం నరేష్, నాయకులు బ్రహ్మానాయుడు, ప్రసాద్, ఉదయ్,కటకం శెట్టి అనిల్, మణికుమార్, వాసుకి, పోకల నరేంద్ర, రాయల్, బొందిల మధు, వీరమహిళ కళ్యాణి, కోటి, అజయ్, అర్ఫాన్‌లు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిని నాడు-నేడు దిక్సూచి
### - ఎమ్మెల్యే రాంబాబు

**బేస్తవారిపేట, ఆగష్టు 19, ప్రభాతవార్త**



నాడు-నేడు కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, సంక్షేమం లాంటి మౌళిక వసతుల కల్పనకు ఈ పథకం ఎంతో దోహదం పడిందని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. శుక్రవారం నాడు బేస్తవారిపేట మండలంలోని గలిజేరుగుళ్ళ, పందిళ్ళపల్లె పంచాయితీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గలిజేరుగుళ్ళలో నూతన సచివాలయం, ప్రభుత్వ వైద్యశాల ఆధునీకరణ, అదనపు పాఠశాల తరగతి గదులు, పందిళ్ళపల్లెలో అదనపు తరగతులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రెండు పంచాయితీల ప్రజలు ఎమ్మెల్యే రాంబాబుకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాంబాబు సతీమణి పుట్టిన రోజు సందర్భంగా గలిజేరుగుళ్ళలో వైకాపా కార్యకర్తలు భారీ కేక్‌ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రాంబాబు కేక్ కట్ చేశారు. గలిజేరుగుళ్ళ వైకాపా శ్రేణులు రాంబాబు చిత్రపటాన్ని బహూకరించారు. బేస్తవారిపేట మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేసుకోబోతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు, కార్యకర్తలకు ఏ ఆదప వచ్చినా ముందుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి వేగినాటి హోసూరారెడ్డి, మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రూ.10 వేలు పలికిన స్వామివారి లడ్డూ ప్రసాదం

**గిద్దలూరు టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణం రాచర్ల గేటు కూడలిలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారి లడ్డూ ప్రసాదం వేలం పాటను నిర్వహించారు. కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.. రూ.10 వేలు పాట పాడి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. స్వామివారి లడ్డూ తమ కుటుంబానికి దక్కడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

## 120 మందికి కంటి పరీక్షలు

**గిద్దలూరు టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త**

గిద్దలూరులోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఆదివారం ఉచితంగా కంటి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించినట్లు సంఘ అధ్యక్షులు జి.రవీంద్రనాథరెడ్డి తెలిపారు. కర్నూలుకు చెందిన శ్రీ చక్ర వైద్యశాల వైద్యులు ప్రమోద్‌కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. 120 మందిని పరీక్షించారు. వారిలో 16 మందికి కంటి శుక్లం శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు. వీరికి శస్త్ర చికిత్స చేసేందుకు కర్నూలుకు తరలించారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గిద్దలూరు టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త**



గిద్దలూరులోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ వేణుగోపాల స్వామి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం స్వామివారి దివ్య కల్యాణోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు.. కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. మద్యాహ్నం సర్వజన అన్నదాన కార్య క్రమం చేపట్టారు. అనంతరం ఉట్టి ఉత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. యువత అధిక సంఖ్యలో ఉత్సవంలో పాల్గొన్నారు. సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం కనులపండువగా నిర్వహించారు. కళాకారుల ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు ఓ.వెంకటయ్య, మాజీ సర్పంచ్ బి.గోపాలకృష్ణ యాదవ్, మేకల బయన్న యాదవ్, చల్లా రమేష్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**కొండ మీద శ్రీ కృష్ణాష్టమి వేడుకలు :**

గిద్దలూరు పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కొండ మీద శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దప్పిలి శ్రీనివాసరెడ్డి, రాయల రామాంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలో వేటగాళ్ళ అరెస్టు
### - నాటు తుపాకి స్వాధీనం

**గిద్దలూరు టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త**

అటవీ ప్రాంతంలో సంచిరిస్తున్న వేటగాళ్ళను అటవీ అధికారులు పట్టుకున్నారు. వారి వద్ద ఉడుము, నాటు తుపాకి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డి.ఆర్.వో వంశీకృష్ణ, బీట్ అధికారి ఖమ్మ్యామ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉడుము, ఓ నాటు తుపాకి స్వాధీనం చేసుకున్నారు. వారిని గిద్దలూరు అటవీ డివిజన్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేశారు.

## పెద్ద మసీద్‌ను సందర్శించిన వక్ఫ్‌బోర్డు చైర్మెన్

**గిద్దలూరు టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని జామియా మసీద్ (పెద్ద మసీద్)ను వక్ఫ్ బోర్డు చైర్మెన్ అబ్దుల్ ఖాదర్ బాషా శుక్రవారం సందర్శించారు. జమాయత్‌తో కలిసి జుమ్మా సామూహిక నమాజ్ ప్రార్ధనలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అబ్దుల్ ఖాదర్ బాషాను మసీద్ కమిటీ కార్యదర్శి సయ్యద్ అజీమ్ బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమంలో ఏపి టిఎస్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు డాక్టర్ రఫీ, రిటైర్డు జేడిప లియాఖత్ అలీ, అప్సర్ బాషా, సయ్యద్, అదాం తదితరులు ఉన్నారు.



# మా నాన్న ఆశయాలు మాకెంతో స్ఫూర్తిదాయకం

### - కుమారులు ఏటా కృష్ణారావు, మురళీ, వేణు, రాధ

**టంగుటూరు, ఆగష్టు 19, ప్రభాతవార్త**

మా నాన్నగారి ఆశయాలు చిన్నతనం నుండి క్రమశిక్షణతో మమ్మల్ని చదివించి మా ఉన్నత ఎదుగుదలకు ఆయన ఎంతో స్ఫూర్తిదాయకం అని దివంగత ఏటా వెంకయ్య కుమారుడు అయిన కృష్ణారావు, డిప్యూటీ కలెక్టర్ మురళి, సివిల్ ఇంజనీరు వేణు, కుమార్తె రాధ తండ్రి ఆశయాలను వారు కొనియాడారు. శుక్రవారం దివంగత వెంకయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఆలకూరుపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని పుల్లారెడ్డిపాలెం కాలనీలోని వారి నివాసం వద్ద కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన సభలో వారు పాల్గొని ప్రసంగించారు. అదే విధంగా పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్‌మాదాస వెంకయ్య గుంటూరు జిల్లా డిఎస్పీగా పనిచేస్తున్న రవికుమార్, జిల్లా రిజిష్టార్‌గా పనిచేస్తున్న బుజ్జిబాబు, ఇన్‌కంటాక్స్ అధికారి బీవీ రావు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ అజయ్‌కుమార్, రిటైర్డు బ్యాంకు మేనేజర్లు కారుమంచి ప్రభుదాసు, శేఖర్, పారిశ్రామిక వేత్తలు పమిడి సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, కొండపి ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు కోటేశ్వరరావు, రిటైర్డ్ ఎమ్మార్వో కసుకుర్తి వెంకయ్య, జడ్పీటీసీ సభ్యులు మన్నం హరిబాబు, వేమా శ్రీను, ఎల్ఐసీ డవలప్‌మెంట్ ఆఫీసర్లు ఎం.ప్రసన్నకుమార్, రమేష్ బాబు, సీనియర్ పాత్రికేయులు ఎం.బాలు, రామలింగంమాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయులుగా మురళి, వేణులు ఎంతో తండ్రి ఆశయాలను కొనసాగించడం అభినందనీయమని,వారి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకుని గ్రామస్తులు మీ పిల్లలను కష్టపడి చదివించి ఉన్నత శిఖరాలు అదిరోహించే విధంగా కృషిచేయాలని వారు కోరారు. తొలుత అతిధులంతా, కుటుంబ సభ్యులు వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసినివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.మహేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు బొద్దు సతీష్ , గ్రామ సర్పంచ్ బిల్లా ఝాన్సీ రాణి, వైకాపా సీనియర్ నాయకులు ఏకా ప్రభాకరరావు,ఏటా బ్రదర్స్ అయిన శ్యాం, ఉదయ్‌భాస్కర్, రమేష్ బాబు, నరేష్, వెంకటేష్, శ్రీనుతో పాటు క్రాంతికుమార్, విజయమ్మ, ప్రసన్నరాణి, జెన్నమ్మ,దేవి, ఐశ్వర్య,మౌనిక, మృదుల, గోపిచంద్, రాహుల్, శ్రీహర్ష,స్వప్న కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులు,గ్రామస్తులు పాల్గొన్నారు.







## పలు వివాహాలకు హాజరైన వైసీపీ శ్రేణులు

**పామూరు, ఆగష్టు 19,ప్రభాతవార్త**



మండలంలోని మోపాదు కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ద్రోణాదుల ప్రసాద్, ఏరువ నాగిరెడ్డిల వివాహ వేడుకల్లో వైసీపీ శ్రేణులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించారు. మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, మండల లీగల్ సెల్ అధ్యక్షులు మందిరెడ్డి రామసుబ్బారెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, కోటం వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని వధూవరులకు చిరుకానుకలు అందించారు.

## అట్టహాసంగా యాదాల సాయికిరణ్, వైష్ణవిల వివాహ వార్షికత్సోవం

**పామూరు, ఆగష్టు 19,ప్రభాతవార్త**



శ్రేయోభిలాషులు, మిత్రులు, వైసీపీ అభిమానుల కేరింతల నడుమ పామూరు మండల వైసీపీ యువజన అధ్యక్షులు, యువనేత ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ , వైష్ణవిల వివాహ వార్షికోత్సవ కార్యక్రమం స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం రాత్రి నిర్వహించారు. అతిధులకు విందు కార్యక్రమాన్ని నిర్వహించి యువనేత యాదాల సాయికిరణ్‌కు తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, మండల అద్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, ఒమేగా విద్యాసంస్థల అధినేత కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు చల్లా సుబ్బారావులతో సాయికిరణ్ మిత్రబృందం ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎందరికో మార్గదర్శకంగా నిలుస్తున్న సాయికిరణ్ నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మండలానికి చెందిన పలువురు నేతలు, పట్టణానికి చెందిన ప్రముఖులు సాయికిరణ్ దంపతులకు చిరు కానుకలు అందించి తమకు ప్రేమానురాగాలను తెలియజేశారు. ప్రత్యేకంగా తయారు చేయించిన మెమోంటోలు పలువురికి అందించారు. ఈ కార్యక్రమంలో మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జొన్నలగడ్డ గోవిందయ్య,ముస్లిం మైనార్టీ నాయకులు ఖాదర్‌భాషా, బారా షరీఫ్, వార్డు మెంబర్లు నీరుకట్టు నాయబ్ రసూల్, పిడుగు శ్రీనివాసులు, ఒగూరి ఏడుకొండలు, మండల కోఆప్షన్ మెంబరు షేక్ నాయబ్‌రసూల్, దేవస్థాన చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ బ్రహ్మానందరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ గుర్రాల రత్నకుమార్, ఆర్యవైశ్య ప్రముఖులు దర్శి సుబ్రహ్మణ్యం, మంచికంటి మదు, నారాయణ, కిరణ్, మద్దిల హరీష్, మీసాల రామయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ మలినేని శ్రీనివాసులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ శ్రీ శ్రీ విద్య వరసిద్ది వినాయక విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**కంభం, ఆగష్టు 19, ప్రభాతవార్త**



శ్రీశ్రీశ్రీ విద్యా వరసిద్ది వినాయక, శ్రీ గోవిందాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట కంభం బైపాస్ రోడ్డు వై.జంక్షన్ నందు అచ్చయ్య కోత మిషన్ ముందు రేపు గణపతి పూజా పుణ్యాహవచనం విగ్రహములకు ప్రవచనం పంచామృత, ఆదివాస, విశేష పూజా కార్యక్రమము, దీక్షా ది హోమాలు, పూజలు సాయంత్రం అంగవైకల్య హోమము బలిహారణ విగ్రహాములకు దాన్యాదివాసము 21వ తేదీ సుప్రభాత సేవ 8.56 నిమిషాలకు సముహుర్తమునకు మంత్రస్థాపన శిలా విగ్రహ ప్రతిష్ఠ, దేను దర్శనం, బలిహరణ మహాకుంభాభిషేకం, పూర్ణాహుతి, మహానివేదన, మంగళహారతి మంత్ర పుష్ప తీర్థ ప్రసాద వినియోగం, యాగశాల ఉదా వ్సన కార్యక్రమాలు జరుగును. అనంతరం అన్నదాన కార్యక్రమాలు అన్నదాత కామూరి రమణారెడ్డి(కొమరోలు) అన్నదానం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఆవుకు అరుదైన శస్త్రచికిత్స

**నాగులుప్పలపాడు, ఆగష్టు 19, ప్రభాతవార్త**



నెలలు నిండిన చూడి ఆవు కాలుకు అరుదైన శస్త్ర చికిత్స చేసి ఆవు ప్రాణాలను పశు వైద్య బృందం కాపాడింది. నాగులుప్పల పాడుకు చెందిన గూడూరి హనుమంతరావుకు చెందిన నెలలు నిండిన చూడి ఆవు కాలు దెబ్బతిని నడవడానికి వీల్లేని స్థితిలో ఉండటంతో బాధపడుతున్న ఆవుకు ప్రత్యేక పరికరాలను తెప్పించి డాక్టర్ బసవశంకర్ వైద్య బృందం ఆవు కాలుకు శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణాలను కాపాడారు. దీంతో రైతులు వైద్య బృందాన్ని అభినందించారు.శస్త్రచికిత్సలో నాగులుప్పలపాడు చదలవాడ, త్రోవగుంటకు చెందిన పశువైద్యులు గోపాలమిత్ర రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో సూచన పాటించాల్సిందే
### - ఎపిటిఎఫ్ డిమాండ్

**ఒంగోలు టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త**

ఫ్యాప్టో సూచన ప్రకారం ముఖ ఆధారిత యాప్ ద్వారా ఉపాధ్యాయుల సెల్‌ఫోన్‌ల నందు హాజరు నమోదును ప్రభుత్వం విరమించుకోవాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెవిజి కీర్తి,బి అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే బోధనేతర విధులతో ఉపాధ్యాయులు సతమతమవుతుంటే హాజరు నమోదును జఠిలం చేసి ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఫ్యాప్టో సూచనను ప్రభుత్వం పాటించకుంటే ఉద్యమించడం ఖాయమన్నారు.

**CORRECTION OF SURNAME**

I, EAKAMBARAM SRILAKSHMI, (Old Name) R/O H.No. 4-1-152, RP Road, 13th Line, Ongole, Prakasam Dt, AP-523001 and bearing My Husband Passport Number J8957263 (Issued at Hyderabad on 13-10-2011) have corrected my surname from EAKAMBARAM (Old) to PEDDISETTY (New). Henceforth, my name should my name should be regarded as PEDDISETTY SRILAKSHMI (New Name) for all purposes.

